ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్
కోనసీమ
జిల్లా వార్తలు
మంగళవారం 1 ఏప్రిల్ 2025 | 5



ఆర్థిక సమస్యలతో గోదావరిలో దూకిన వ్యక్తి మృతి 7

దేవదాయ మంత్రికి వెంకన్న కల్యాణోత్సవ ఆహ్వాన పత్రిక 7

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

జిల్లావ్యాప్తంగా రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. మసీదుల్లో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు ఒకరికొకరు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



మండపేట మసీదులో ముస్లింల ప్రార్థనలు



అమలాపురంలో ప్రార్థనల అనంతరం మతగురువు ఇమామ్ మొహమ్మద్‌రజాతో ముస్లింలు



రాయవరం: వెదురుపాకలో చిన్నారి



మామిడికుదురులో ఈద్‌ముబారక్



అంతర్వేదిపాలెంలో చిన్నారులతో రాజోలు ఎమ్మెల్యే దేవవరప్రసాద్



ఈతకోట వద్ద టోల్‌గేట్.. ధరల బోర్డు మారుస్తున్న సిబ్బంది



టోల్..మోత!

వాహనదారులపై మళ్లీ టోల్ భారం

- సోమవారం రాత్రి నుంచి అమలు
- 10 నెలల్లో రెండు సార్లు
- రూ.5 నుంచి 50 వరకూ పెంపు
- పాస్‌ల రుసుము పెంపుదల
- ఫాస్టాగ్‌లో అదనంగా కట్
- వాహనదారుల ఆందోళన
- ఉమ్మడి జిల్లాలో 6 టోల్‌గేట్లు

టోల్‌చార్జీల బాదుడు మళ్లీ మొదలైంది. టోల్ ప్లాజాల వద్ద వసూలు చేసే రుసుములను పెంచుతూ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తీసుకున్న నిర్ణయం సోమవారం అర్ధ రాత్రి 12 గంటలు దాటిన తర్వాత నుంచి అమల్లోకి వచ్చింది. పదినెలల వ్యవధిలో రెండోసారి చార్జీలు పెంచడంతో వాహనదారులు షాక్‌కు గురయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తంగా ఆరు టోల్ ప్లాజాలు ఉన్నాయి.

(ఆంధ్రజ్యోతి, అమలాపురం/పిఠాపురం)

ప్రభుత్వం వాహనదారులకు షాక్ వచ్చింది. కేవలం పది నెలల వ్యవధిలోనే రెండు సార్లు టోల్ రుసుములు పెంచడంతో ఆందోళనకు గురవుతున్నారు.సోమవారం అర్ధరాత్రి 12.01 గంటల నుంచి పెంచిన టోల్‌చార్జీలను వసూలు చేయడం ఆరంభించారు.గతేడాది జూన్‌లో పెంచి ఏడాది తిరక్కుండానే మళ్లీ చార్జీలు పెంచడంపై వాహనదారులు టోల్‌ప్లాజా సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు.ఈ పరిస్థితి ఉమ్మడి జిల్లాలోని అన్ని టోల్‌ప్లాజాల వద్ద కనిపించింది. తమ ఫాస్టాగ్‌లో అధికంగా కట్ అయిందంటూ సోమవారం అర్ధరాత్రి తర్వాత పలువురు వాహనదారులు చాలా చోట్ల సిబ్బందిని నిలదీశారు.

పది నెలల్లో రెండో సారి..

అన్ని రకాల నాలుగు చక్రాల వాహనాలు ఆయా టోల్‌గేట్ల వద్ద నిర్ణీత రుసుమును ఫాస్టాగ్ ద్వారా చెల్లించాలి. ఫాస్టాగ్ లేకపోతే చార్జీలు 100 శాతం వరకూ అదనంగా వసూలు చేస్తారు.ఈ చార్జీలను నేషనల్ హైవే అథారిటీ నిర్ణయిస్తుంది. సాధారణంగా రహదారి నిర్మాణానికి అయ్యే వ్యయానికి అనుగుణంగా ఈ చార్జీలను నిర్ణయించి వసూలు చేస్తారు.ఇప్పుడు వీటిని ప్రతి ఏటా పెంచుతున్నారు. 2024-25లో జూన్ 3న టోల్ రుసుములు పెంచగా.. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచే పెంచుతూ నేషనల్ హైవే అథారిటీ నిర్ణయం తీసుకుంది. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరు టోల్‌ప్లాజాల్లో పెంపు నిర్ణయం అమల్లోకి వచ్చింది. రుసుముల పెంపులో ఎన్‌హెచ్ ఒక్కొక్క చోట ఒక్కో విధానాన్ని అవలంభించింది. 216వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాల్లో కార్లు, జీపులు, వేన్‌లు ఇతర తేలికపాటి వాహనాలకు ఒకవైపు రుసుమును పెంచలేదు. 24 గంటల వ్యవధిలో తిరిగి వస్తే వసూలు రుసుం మాత్రం పెంచారు.ఎన్‌హెచ్ 16పై మాత్రం అన్ని రకాల టోల్ రుసుములు పెంచి షాక్ ఇచ్చారు. టోల్‌గేట్ పరిధిలో ఉండే వాహనదారులకు ఇచ్చే నెలవారీ పాస్‌ల రుసుములను భారీగా పెంచారు. రూ. 340గా ఉన్న రుసుమును రూ.350 చేశారు.

ఉమ్మడి జిల్లాలో టోల్‌గేట్లు ఇవీ..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జాతీయ రహదారి 16పై తుని-రాజమహేంద్రవరం మధ్య కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కృష్ణవరం,దివాన్‌చెరువు-సిద్ధాంతం మధ్య డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఈతకోట వద్ద టోల్‌ప్లాజాలు ఉన్నాయి. 216వ జాతీయ రహదారిపై కత్తిపూడి-కాకినాడ బైపాస్ మధ్య గొల్లప్రోలు, గురజనాపల్లి -పాశర్లపూడి మధ్య గల కోనసీమ జిల్లా అన్నంపల్లి వద్ద టోల్‌ప్లాజాలు ఉన్నాయి.ఇవన్నీ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధీనంలో ఉంటాయి.తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు గామన్ బ్రిడ్జిపైనల్లజర్ల మండలం వీరవల్లి వద్ద రెండు టోల్‌ప్లాజాలు ఉన్నాయి.ఇవి రాష్ట్ర ప్రభుత్వసంస్థ ఏపీఆర్‌డీసీ ఆధీనంలో ఉన్నాయి.

ఈతకోట (రావులపాలెం)

వాహనం	పాతది	కొత్తది
కారు,జీపు,వ్యాన్ -	రూ.120	125
రెండు వైపులా	రూ. 180	185
మినీబస్‌లు -	రూ.195	200
రెండు వైపులా	రూ. 290	300
బస్ లేదా ట్రక్	రూ. 405	420
రెండు వైపులా	రూ. 610	630
వ్యాపార వాహనాలు	రూ.445	460
రెండు వైపులా	రూ.665	690
భారీ వాహనాలు	రూ.445	460
రెండు వైపులా	రూ.665	690
మెషినరీ వాహనాలు	రూ.635	660
రెండు వైపులా	రూ.955	990
అతి భారీ వాహనాలు	రూ.775	805
రెండు వైపులా	రూ.1165	1205
నెలవారీ పాస్‌లు	రూ.340	350

కొవ్వూరు టోల్‌గేట్..(216ఏ)

వాహనం	పాతది	కొత్తది
కారు,జీపు,వ్యాన్ -	రూ.72	72
రెండు వైపులా	రూ. 108	110
మినీబస్‌లు -	రూ.108	110
రెండు వైపులా	రూ. 158	162
బస్ లేదా ట్రక్	రూ. 213	219
రెండు వైపులా	రూ. 320	328
వ్యాపార వాహనాలు	రూ.309	317
రెండు వైపులా	రూ.463	475

కృష్ణవరం (కిర్లంపూడి)

వాహనం	పాతది	కొత్తది
కారు,జీపు,వ్యాన్ -	రూ. 105	110
రెండు వైపులా	రూ. 160	165
మినీబస్‌లు -	రూ. 170	180
రెండు వైపులా	రూ. 260	265
బస్ లేదా ట్రక్	రూ. 360	375
రెండు వైపులా	రూ. 540	560
వ్యాపార వాహనాలు	రూ.395	410
రెండు వైపులా	రూ.590	610
మెషినరీ వాహనాలు	రూ.560	585
రెండు వైపులా	రూ.850	880
అతి భారీ వాహనాలు	రూ.690	715
రెండు వైపులా	రూ.1035	1070

అన్నంపల్లి (ముమ్మిడివరం)

వాహనం	పాతది	కొత్తది
కారు,జీపు,వ్యాన్ -	రూ. 60	60
రెండు వైపులా	రూ. 90	95
మినీబస్‌లు -	రూ. 95	100
రెండు వైపులా	రూ. 145	150
బస్ లేదా ట్రక్	రూ. 205	210
రెండు వైపులా	రూ. 305	315
వ్యాపార వాహనాలు	రూ.225	230
రెండు వైపులా	రూ.335	245
మెషినరీ వాహనాలు	రూ.320	330
రెండు వైపులా	రూ.480	495
అతి భారీ వాహనాలు	రూ.390	405
రెండు వైపులా	రూ.585	605

గొల్లప్రోలు టోల్‌గేట్

వాహనం	పాతది	కొత్తది
కారు,జీపు,వ్యాన్ -	రూ. 50	50
రెండు వైపులా	రూ. 75	80
మినీబస్‌లు -	రూ. 80	85
రెండు వైపులా	రూ. 120	125
బస్ లేదా ట్రక్	రూ. 170	175
రెండు వైపులా	రూ. 255	265
వ్యాపార వాహనాలు	రూ.185	195
రెండు వైపులా	రూ.280	290
మెషినరీ వాహనాలు	రూ.270	275
రెండు వైపులా	రూ.400	415
అతి భారీ వాహనాలు	రూ.325	340
రెండు వైపులా	రూ.490	505

వీరవల్లి (నల్లజర్ల)

వాహనం	పాతది	కొత్తది
కారు,జీపు,వ్యాన్ -	రూ. 160	165
రెండు వైపులా	రూ. 240	245
మినీబస్‌లు -	రూ. 255	265
రెండు వైపులా	రూ. 385	400
బస్ లేదా ట్రక్	రూ. 535	555
రెండు వైపులా	రూ. 805	835
వ్యాపార వాహనాలు	రూ.585	605
రెండు వైపులా	రూ.880	910
మెషినరీ వాహనాలు	రూ.840	870
రెండు వైపులా	రూ.1265	1310
అతి భారీ వాహనాలు	రూ.1025	1060
రెండు వైపులా	రూ.1540	1595



ముమ్మిడివరం బాలయోగీశ్వరుల తపో ఆశ్రమం సమీపంలో అధ్వానంగా ఉన్న ముమ్మిడివరం-కాట్రేనికోన ఆర్అండ్‌బీ రోడ్డు

ముందుకు కదలవు

- ఒప్పందం జరిగినా నిర్మాణం పూర్తి కాని రోడ్లు
- గత ప్రభుత్వ హయాంలో టెండర్లు ఖరారు
- పనులు ప్రారంభం కాకపోవడంతో తాజాగా నిర్మాణ పనులు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వం
- కోనసీమ జిల్లాలో కాంట్రాక్టర్లతో ఒప్పందం
- కాట్రేనికోన-ముమ్మిడివరం రోడ్డుకు పటిష్టత, ఆధునికీకరణకు రూ.23.52కోట్లు
- అయినా ముందుకు కదలకపోవడంతో ఆందోళనకు సిద్ధమవుతున్న పరిసర గ్రామాల ప్రజలు

ముమ్మిడివరం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో రోడ్ల ఆధునికీకరణను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. దీంతో కొన్ని చోట్ల రోడ్ల ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి గుదిబండగా మారింది. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రూ.4వేలకోట్ల విలువైన రోడ్డు పనులకు టెండర్లు పిలవడం, వాటికి ఒప్పందం కూడా జరిగింది. వాటిలో రూ.1200కోట్ల విలువైన రోడ్డు పనులను మాత్రమే ప్రారంభించగలిగారు. మిగతా పనులు సంబంధిత కాంట్రాక్టు సంస్థలు అసలు ప్రారంభించలేదు. దీంతో వాటి కాంట్రాక్టును రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో ఆ పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపై పడింది. మిగులు లేమితో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రం ఆ పనులు ఎలా పూర్తి చేయాలో అనే దానిపై కసరత్తు చేపట్టింది. వీటిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.250కోట్లతో 11 రోడ్డు పనులను ఓ కాంట్రాక్టరు టెండర్లు దక్కించుకున్నాడు. వీటిలో కాట్రేనికోన-ముమ్మిడివరం రోడ్డు 9.330 కిలోమీటర్ల మేర పటిష్టం, ఆధునికీకరణకు రూ.23.52 కోట్లు, కాకినాడ-యానాం, కాకినాడ-ద్రాక్షారామ వయా తాళ్లరేవు మండలం జి.వేమవరం-గొర్రెపూడి రోడ్డు 5 కిలోమీటర్ల మేర రూ.10.44కోట్లు, మురమళ్ల-ఎదుర్లంక వయా ఐ.పోలవరం, మురమళ్ల-ఎదుర్లం వయా ఐ.పోలవరం 500 మీటర్ల రోడ్డు రూ.కోటి25లక్షలకు గతంలో కాంట్రాక్టరు అగ్రిమెంటు జరిగినా పనులు చేపట్టలేదు. దీంతో స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఆర్అండ్‌బీ శాఖమంత్రి బీసీ జనార్థరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో జనవరి నెలలో సంబంధిత కాంట్రాక్టరును పిలిచి ఆ పనులు చేపట్టాలని ఆదేశించడంతో ఆ కాంట్రాక్టరు అంగీకరించి తర్వాత చేతులెత్తేయడంతో అతడి కాంట్రాక్టు రద్దు చేయించారు. మళ్లీ ఎమ్మెల్యే మార్చి 6న రోడ్ల అధ్వాన పరిస్థితిని సీఎం చంద్రబాబు, ఆర్అండ్‌బీ మంత్రి జనార్థరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఈఎన్‌సీకి ఆ రోడ్లు ఆధునికీకరణ విషయమై చర్యలు చేపట్టాలని ఆదేశించినట్టు సమాచారం.

ఏడెనిమిదేళ్లుగా అధ్వానంగా..

ముమ్మిడివరం-కాట్రేనికోన ఆర్అండ్‌బీ రోడ్డు పూర్తి అధ్వానంగా మారడంతో ముమ్మిడివరం మండలం అయినాపురం, సూరాయిచెరువు, సోమిదేవరపాలెం గ్రామాలకు చెందిన కొంతమంది రాజకీయ పార్టీలకు అతీతంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి రోడ్డు ఆధునికీకరణపై ఆందోళన చేపట్టడానికి నిర్ణయం తీసుకున్నారు. తొలుత ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఆ తరువాత సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన దిశగా పయనించాలని భావిస్తున్నట్టు సమాచారం. ఈ రోడ్డు ఏడెనిమిదేళ్లుగా అధ్వానంగా ఉండడంతో ఆ రోడ్డుపై ప్రయాణం చేసేవారంతా అసంతృప్తి, అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సత్వర చర్యలు చేపట్టకపోతే ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తిని ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆ రోడ్ల ఆధునికీకరణకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



ముమ్మిడివరం మండలం సోమిదేవరపాలెం వద్ద అధ్వానంగా ఉన్న రోడ్డు

మడికి అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్ సమయాల మార్పు 7

- ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు..
- నేటి నుంచి అమలు

వశిష్ట నదీలోకి దూసుకువెళ్లిన కారు 7

- ప్రయాణికులు సురక్షితం
- ఆత్రేయపురలో ఘటన

వెంకన్న ఆలయంలో ఆర్జేసీ పూజలు 7

2 నుంచి ఉచిత శిక్షణా తరగతులు 8

- అన్ని సామాజికవర్గాల విద్యార్థులకు ప్రవేశ పరీక్షలకు కోచింగ్
- బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ

నేటి నుంచే..

ఇంటర్ తరగతులు

- ఇంటర్ విద్యామండలి నిర్ణయం..
- ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా
- జిల్లాలో కళాశాలలకు చేరుకున్న పాఠ్య, నోటు పుస్తకాలు



అమలాపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చేరిన పాఠ్యపుస్తకాలు

అమలాపురం టౌన్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఏటా జూన్ 1న ఇంటర్మీడియట్ కళాశాలలు ప్రారంభమయ్యేవి. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా ముందుగానే కళాశాలలను ప్రారంభించేందుకు ఇంటర్మీడియట్ విద్యామండలి నిర్ణయం తీసుకుంది. దీనిలోభాగంగా ఏప్రిల్ 1 నుంచి జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానున్నాయి. విద్యామండలి నిర్ణయం మేరకు ఏప్రిల్ 7 నుంచి మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమవుతాయని ప్రకటించారు. అదేరోజు నుంచి విద్యార్థులకు బోధనా తరగతులు కూడా ప్రారంభం కానున్నాయి.

కళాశాలలకు చేరిన పాఠ్యపుస్తకాలు

జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలకు ప్రభుత్వం ఇప్పటికే ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను సరఫరా చేసింది. రెసిడెన్షియల్ కళాశాలలుగా ఉన్న గోడి, ముమ్మిడివరం, పి.గన్నవరం, ద్రాక్షారామం, రాణేలంక కళాశాలలకు మరోవిధంగా పాఠ్య, నోటు పుస్తకాలు అందించనున్నారు. ప్రస్తుత ఇంటర్ మొదటి సంవత్సరం సిలబస్ ఈ ఏడాది నుంచి మారుతుంది. ఫైనల్ పరీక్షల విధానంలో కూడా మార్పులు తీసుకువచ్చేందుకు నిర్ణయించారు. దీనిలో భాగంగా ఒక మార్కు ప్రశ్నలను కూడా ప్రశ్నాపత్రంలో చేర్చనున్నారు.

బ్రిడ్జి కోర్సుతోపాటు పోటీ పరీక్షలకు శిక్షణ

-వనుము సోమశేఖరరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

ద్వితీయ సంవత్సరం విద్యార్థులతోపాటు ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకోసంబ్రిడ్జి కోర్సును ప్రత్యేకంగా అధ్యాపకులు బోధిస్తారు. దీని కోసం ఇంటర్మీడియట్ విద్యా మండలి కొంత సిలబస్‌ను సూచించింది. ప్రిన్సిపాల్స్ మార్గదర్శకంలో ఈ నెల 23వ తేదీ వరకు ఉపన్యాసకులు బ్రిడ్జి కోర్సుతో పాటు పోటీ పరీక్షలను ఏవిధంగా ఎదుర్కొనాలో వివరిస్తారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఈ ఏడాది నుంచే ఏఈఏపీసెట్, ఇతర పోటీ పరీక్షలపై ప్రత్యేకశిక్షణ ఇస్తారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులను చేర్పించాలి. ఏప్రిల్ 24 నుంచి జూన్ 1 వరకు వేసవి సెలవులు ఉంటాయి. జూన్ 2న కళాశాలలు పునఃప్రారంభం అవుతాయి.

రావులపాలెంలో ఆకట్టుకున్న నాటిక ప్రదర్శనలు 7



రావులపాలెం సీఆర్సీ కాటన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ ఉగాది ఆహ్వాన నాటిక పోటీల్లో భాగంగా రెండోరోజు మూడు నాటికలు ప్రదర్శించగా ఇది రహదారి కాదు నాటికలోని దృశ్యమిది..

అల్లాహ్..అల్లా


రాజమహేంద్రవరంలో కౌగిలించుకుని శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న చిన్నారులు


కాకినాడలో....




కాకినాడలో జేఎన్‌టీయూకే సెంటర్ వద్ద నమాజ్ చేస్తున్న చిన్నారులు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా సోమవారం రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలింగనం చేసుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు


అమలాపురంలో..




రంజాన్ సందర్భంగా రాజమహేంద్రవరంలో ఓ మసీదులో ముస్లింలు, నెహ్రూ నగర్‌లో ప్రార్థనలో పాల్గొన్న చిన్నారులు


మామిడికుదురులో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

కబళించిన కారు!

బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరు మృతి

కొంతమూరులో ఘటన


సంఘటనా స్థలంలో బైక్


ఘటనా స్థలంలో...


వెంకటేష్(ఫైల్)




నాగబాబు(ఫైల్)

రాజానగరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కారు రూపంలో వచ్చిన మృత్యువు ఇద్దరిని కబలించి రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీస్‌స్టేష న్ పరిధిలోని కొంతమూరులో సోమవారం తెల్లవారు జామున జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంతమూరు లోని కళ్యాణ్‌నగర్‌కు చెందిన ఒంటెద్దు వెంకటేష్ (29) బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తు న్నాడు. ఉగాది సందర్భంగా స్వగ్రామం వచ్చాడు. రాజమహేంద్రవరంలోని స్నేహితులను కలిసేందుకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చేం దుకు మోరంపూడికి చెందిన ర్యాపిడో బైకిస్టు ఈర్లు నాగబాబు(43)ను ఆశ్రయించాడు. ర్యాపిడో బైక్‌పై ఇద్దరు కొంతమూ రుకు వస్తుండగా మార్గ మధ్యంలో మనీషా ఫంక్షన్ హాల్ సమీపంలో రాత్రి 2 గంటల సమయంలో వెనుక వైపు నుంచి వేగంగా వస్తున్న కారు వీరు ప్రయాణిస్తున్న మోటార్‌సైకిల్‌ను బలంగా ఢీకొంది. ప్రమాదానికి కారణమైన కారులో ఉన్న యువకులు మద్యం మత్తులో ఉన్నట్టుగా తెలిసింది. దీంతో మద్యం మత్తు ఆ రెండు కుటుంబాలను తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేష్‌ను కారు దాదాపు కిలోమీటర్ మేర ఈడ్చుకుంటూ వెళ్లింది. వెంకటేష్ తలకు బలమైన గాయాలు కావ డంతో అక్కడికక్కడే మరణించాడు. నాగబాబుకు కూడా బలమైన గాయాలయ్యాయి. సంఘటనా స్థల ంలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో చికిత్స కోసం రాజమహేంద్రవరం తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరిం చారని రాజానగరం పోలీసులు తెలిపారు. ప్రమాదా నికి కారణమైన కారు ఆగకుండా వెళ్లిందని, మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాలను పోస్టుమా ర్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. ఈ మేరకు రాజానగరం ఎస్‌ఐ మనోహర్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

ఒకరి పరిస్థితి విషమం

సామర్లకోట, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం కెనాల్ రోడ్డులో సోమవారం జరిగిన ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై సామర్లకోట వైపు వెళ్తున్న దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. తూర్పు గోదావరి జిల్లా అనపర్తికి చెందిన నలుగురు మైన ర్లుతో మరొక మైనరు కారును వేగంగా నడుపుతూ వేట్లపాలెం వద్ద మోటార్ సైకిల్ ను ఢీకొనడమే గాక సుమారు 100 అడు గుల దూరం వరకూ ఈడ్చుకుంటు వెళ్లడం తో తలలకు బలమైన గాయాలయ్యాయి. వేట్లపాలేనికి చెందిన గద్దే లక్ష్మీనారాయణ తన భార్య వీరవెంకట శిరీషతో కలిసి మోటార్‌సైకిల్‌పై కాకినాడ వెళ్తుండగా వెంకటేశ్వరస్వామి గుడి వద్దకు వచ్చేసరికి సామర్లకోట నుంచి బిక్కవోలు వెళుతున్న కారు అతివేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరి గింది. బాధితులను కారులో కాకినాడ ప్రభు త్వాసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును సామర్లకోట పోలీసులు స్వాధీనం చేసుకుని నలుగురు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. సామర్లకోట పో లీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


క్షతగాత్రులు

వశిష్ట నదిలోకి దూసుకెళ్లిన కారు


నదిలోకి దూసుకువెళ్లిన కారు

నలుగురు యువకులు సురక్షితం

ఆత్రేయపురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా వశిష్ట గోదావరి నది లోకి పాత ఆనకట్ట మీద నుంచి కారులో సోమవారం సాయంత్రం నిడదవోలుకు చెందిన ఓ కారులో సుమారు నలుగురు యువకులు వెళ్లారు. కారు అదుపుతప్పి దిగువకు దూసుకుపోయింది. గోదావరిలో నీరు లేకపోవడంతో కారులో ఉన్న యువకులు సురక్షితంగా బయటపడ్డారు.

దేవదాయ మంత్రికి వెంకన్న కల్యాణోత్సవాల ఆహ్వానం


మంత్రికి ఆహ్వాన పత్రికను అందిస్తున్న ఆలయ ఉపకమిషనరు చక్రధరరావు

ఆత్రేయపురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వాడ పల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య కల్యాణమహో త్సవం ఏప్రిల్ 7 నుంచి వారం రోజుల పాటు నిర్వహించనున్నారు. 8న రథోత్సవం, తీర్థం, క ల్యాణోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేప థ్యంలో రాష్ట్ర దేవదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కల్యాణోత్సవ ఆహ్వాన ప త్రికను ఆలయ ఉకమిషనరు నల్లం సూర్యచక్ర ధరరావు స్వయగా అమరావతి క్యాంపు కార్యాల యానికి వెళ్లి అందజేశారు. స్వామివారి చిత్ర పటం, తీర్థప్రసాదాలను కూడా అందజేశారు.

వెంకన్న ఆలయంలో ఆర్జేసీ పూజలు

వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రాత్రి ద్వారక తిరుమల ఆర్జేసీ ఎస్వీ.సత్యనారాయణమూర్తి స్వామివారిని దర్శి ంచుకున్నారు. అర్చక బృందం ఆలయ మర్యాద లతో స్వాగతం పలికారు. దర్శనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వ చనం అందుకున్నారు. ఆయనతో పాటు వచ్చిన దేవస్థానం అధికారులు స్వామివారిని దర్శించు కున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. ఆలయ ఉపకమిషనరు నల్లం సూర్యచ క్రధరరావు స్వామి చిత్రపటం అందచేశారు.


వాడపల్లి వెంకన్న ఆలయంలో ఆర్జేసీకి స్వామివారి చిత్రపటం అందచేస్తున్న దృశ్యం

మడికి అంతర్‌రాష్ట్ర కూరగాయల మార్కెట్ సమయాలు మార్పు

ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండుసార్లు నిర్వహణ

ఆలమూరు, మార్చి 31(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి నాలుగు లైన్ల జాతీయ రహ దారికి చెంత ఉన్న అంతర్‌రాష్ట్ర కూరగాయల మార్కెట్ వేళలను మార్పు చేసినట్టు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాలూరి సత్తిబాబు ఒక ప్రక టనలో వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి మార్కెట్‌లో కొనుగోలు, అమ్మకాలు జరు గుతాయి. మధ్యాహ్నం 1గంట నుంచి మార్కెట్ తిరిగి ప్రారంభై 5గంటల వరకు జరుగతుంది. రోజుకు రెండుసార్లు ఈ మార్కెట్ నిర్వహిస్తా రు. మారిన వేళలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని సత్తిబాబు తెలిపారు. ఈవేళలు పా టించకుండా రైతులు లేదా వ్యాపారులు మార్కె ట్‌లో అమ్మకాలు, కొనుగోలు చేస్తే రూ.2వేలు జరిమానా విధిస్తున్నట్టు హెచ్చరించారు. ఇప్ప టివరకు మార్కెట్‌లో వేలాపాల లేకపోవడం వల్ల అటు రైతులు, ఇటు కొనుగోలుదారులకు సమన్వయం కుదరక నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని గుర్తించి మార్కెట్ కమిటీ ఈ నిర్ణ యాన్ని తీసుకుంది. ఈ మార్కెట్‌కు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి పెద్దఎత్తున కూరగాయలను రైతులు తీసుకొస్తారు. వ్యాపార స్తులు కూడా వివిధ జిల్లాలు, దూరప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. కచ్చితమైన సమయాలు ఇప్పటివరకు పాటించకపోవడం వల్ల రైతులు ఎప్పుడూ కూరగాయలు తేవాలో కొనుగోలుదారులు ఎప్పుడు రావాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. అందుకనే ఈ సమయాలను నిర్ణయించామని, ఆ సమయా ల్లోనే అమ్మకాలు, కొనుగోలు జరుగుతాయని మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సత్తిబాబు వివరిం చారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రైతులు, వ్యాపారస్తులు వేళలను గుర్తించాలని కోరారు.

క్షణాల్లో కారు దగ్ధం

త్రుటిలో తప్పిన ప్రమాదం

సురక్షితంగా బయటపడ్డ దంపతులు


అనంతపల్లి టోల్‌ప్లాజా వద్ద దగ్ధం అవుతున్న కారు

నల్లజర్ల, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కర్నూల్ నుంచి రాజమహేంద్రవరం వెళ్తున్న కారు అనంతపల్లి టోల్‌ప్లాజా వద్ద ఆదివారం సాయంత్రం అగ్నికి ఆహుతైంది. వివరాలు ఇలా ఉన్నాయి. సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాం డెంట్ రత్నం తన భర్త మహేశ్‌తో కర్నూల్ నుంచి రాజమహేంద్రవరం వెళ్తున్నారు. అనం తపల్లి టోల్ ప్లాజా వద్దకు కారు రాగ ఇంజన్ లో సమస్య ఏర్పాడి కాలిపోతున్న వాసన రా వడంతో హుటాహుటిన కారు రోడ్డుపక్కకు నిలిపి ఇద్దరు దిగిపోయారు. ఒక్కసారిగా ఇం జన్ నుంచి మంటలు వచ్చి అందరు చూ స్తుండగానే క్షణల్లో కారు మొత్తం దగ్ధం అ య్యింది. సురక్షింతంగా బయటపడ్డ దంప తులు మరో వాహనంలో వారి గమ్య స్థానా నికి వెళ్లిపోయారు. దీనిపై ఎటువంటి ఫిర్యా దు అందలేదని సీఐ వై.రాంబాబు తెలిపారు.

ఆలోచింపచేసిన నాటికలు

ఉగాది ఆహ్వాన నాటిక పోటీల్లో భాగంగా రెండోరోజు మూడు ప్రదర్శనలు

రావులపాలెం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావుల పాలెం సీఆర్సీ కాటన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ ఉగాది ఆహ్వాన నాటిక పో టీల్లో భాగంగా రెండోరోజు సోమవారం ప్రద ర్శించిన నాటికలు ప్రేక్షకులను మంత్రముగ్ధ లను చేయడంతో పాటు ఆలోచింపచేశాయి. ముందుగా విశ్వశాంతి కల్చరల్ అసోషియేషన్ హైదరాబాద్ వారి స్వేచ్ఛనాటికను ప్రదర్శిం చారు. దర్శకత్వం బీఎం రెడ్డి, రచన పర మాత్ముని శివరాం వ్యవహరించారు. అనంతరం విజయవాడకు చెందిన మైత్రి కళానిలయం వారి బ్రహ్మాస్వరూపం నాటికను ప్రదర్శించారు. దర్శకత్వం టీవీ పురుషోత్తం, రచన స్నిద్ధ వ్యవ హరించారు. తర్వాత మిత్ర క్రియేషన్స్ హైద రాబాద్ వారి ఇది రహదారి కాదు నాటిక ప్రద ర్శన నిర్వహించారు. దర్శకత్వం ఎస్ఎం భాషా, రచన ఆకురాతి భాస్కరచంద్ర వ్యవహరించా రు. నాటకోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల నృత్య ప్రదర్శన అలరించింది. వారికి తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, సీఆర్సీ అధ్యక్షుడు తాడి నాగమోహన్‌రెడ్డి, సినీనటులు గౌతంరాజు, జోగినాయుడు బహుమతులు అందజేశారు.


రావులపాలెంలో స్వేచ్ఛ నాటిక ప్రదర్శిస్తున్న కళాకారులు


నృత్య ప్రదర్శన కళాకారులకు బహుమతులు అందజేస్తున్న రామకృష్ణ, నాగమోహన్‌రెడ్డి


హైదరాబాద్ రవీంద్రభారతిలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ వారు నిర్వహించిన శ్రీ విశ్వావసు ఉగాది కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నుంచి గౌరవ పురస్కారం అందుకుంటున్న అనపర్తికి చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ తేతలి దశరథరరామారెడ్డి

చెల్లెల్ని చంపుతానని బెదిరించిన అన్నపై కేసు

కొవ్వూరు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): తన వాటా ఇంట్లోకి వెళ్తున్న చెల్లెల్ని అడ్డుకుని చంపుతానని బెదిరించిన అన్నపై కేసు నమో దు చేసినట్టు కొవ్వూరు పట్టణ ఏఎస్‌ఐ జి.జి ప్రకాష్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకా రం.. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు పట్ట ణంలోని క్రిస్టియన్‌పేటకు చెందిన జంగం రమాదేవి తల్లితండ్రులకు రెండు పోర్షన్ల భవనం ఉంది. ఆ ఇంటిలో అవివాహితుడైన సోదరుడు పోలుమాటి బీమారావుకు చెందిన ఒక వాటాను రమాదేవి పేరు మీద రిజిస్ట్రే షన్ చేయించారు. మార్చి 19వ తేదీన తన వాటా ఇంటిలోకి వెళ్తున్న రమాదేవిని అన్న య్య పోలుమాటి రాంబాబు అడ్డగించి దాడి చేశాడు. ఇంట్లోకి వెళ్లాలని చూస్తే చంపుతా నని బెదిరించాడని ఫిర్యాదు చేసింది. కేసు న మోదు చేసినట్టు ఏఎస్‌ఐ ప్రకాష్ తెలిపారు.

మొక్కు తీర్చేందుకు విజయవాడ వెళ్తూ...

రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి


గొల్లప్రోలు రైల్వేస్టేషన్ వద్ద అనిల్‌కుమార్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



గొల్లప్రోలు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కూతు రుకి పుట్టి వెంట్రుకలు తీయించేందుకు విజయ వాడ కనకదుర్గమ్మ గుడికి వెళ్తూ రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి పడి వ్యక్తి మరణిం చాడు. విశాఖపట్టణం మర్రిపాలెం ప్రాంతానికి చెందిన అనిల్‌కుమార్ (34) కూతురికి పుట్టి వెంట్రుకలు తీయించేందుకు విజయవాడ వెళ్లేం దుకు విశాఖ నుంచి హైదరాబాదు వెళ్లే వీక్లీ సూపర్‌ఫాస్ట్ రైలులో కుటుంబసభ్యులతో కలిసి బయలుదేరాడు. సోమవారం భోజ నం చేసి చేయి కడుక్కునేందుకు వాష్‌బేసిన్ వద్దకు వచ్చాడు. రైలు కుదుపులకు కాకి నాడ జిల్లా గొల్ల ప్రోలు రైల్వేస్టేషన్ వద్దకు వచ్చేసరికి కిందకు జారిపడి మరణించాడు. కూతురి మొక్కు తీర్చుకునేందుకు వెళ్తుండగా అనిల్‌కు మార్ మరణించడంతో కుటుంబసభ్యులు కన్నీ రుమున్నీరుగా విలపిస్తున్నారు. తుని రైల్వే ఎస్ ఐ జి.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైనతేయ గోదావరి నదిలో దూకేసిన వృద్ధుడు

తొండవరం సమీపంలో మృతదేహం లభ్యం

అల్లవరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కారు లో వచ్చిన ఓ వృద్ధుడు వైనతేయ గోదావరి న దిలో దూకేయగా మృతదేహాన్ని పోలీసులు గు ర్తించారు. వివరాలిలా ఉన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామి డికుదురు మండలం బోడసకుర్రు వైనతేయ బ్రిడ్జి పైనుం చి ఆదివారం రాత్రి 62 ఏళ్ల వ్యక్తి గోదావరిలో దూకి గల్లంతయ్యాడు. షిఫ్ట్ డిజైర్ కారులో వ చ్చిన ఆ వ్యక్తి బ్రిడ్జిపైన కారు వదిలి వైనతేయ గోదావరిలోకి దూకేశాడని స్థానికులు పోలీసుల కు సమాచారం అందించారు. దాంతో ఆ కారు నంబరు ఆధారంగా ఆ వ్యక్తిని పోలీసులు గు ర్తించారు. అమలాపురం పట్టణానికి చెందిన చోడపనీడి వెంకటేశ్వరరావు (62)గా గుర్తించిన పోలీసులు ఆచూకీ కోసం సోమవారం గాలిం పు చర్యలు చేపట్టారు. వెంకటేశ్వరరావు మృత దేహం అంబాజీపేట మండలం తొండవరం స మీపంలో లభ్యమైనట్టు అల్లవరం ఎస్‌ఐ టి.తి రుమలరావు చెప్పారు. అయితే ఆర్థిక పరమైన లావాదేవీల కారణంగానే వెంకటేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు భావిస్తు న్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పో స్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆ సుపత్రికి తరలించినట్టు ఎస్‌ఐ తెలిపారు.

ప్రేమించి పెళ్లి చేసుకుని..

సరిగా ఏలుకోవడంలేదని చంపేశారు!

బావను హత్యచేసిన బావమరిది, మామ మరో ముగ్గురు

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో దారుణం

నల్లజర్ల, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పెళ్లి చేసుకుని సక్రమంగా ఏలుకోవడంలేదని బావను బావమరిది, మామ మరో ముగ్గురు కలిసి అత్యంత పాశవికంగా హత్య చేశారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లకు చెందిన పేరం శివ(27) తన ఇంటి పక్కనే ఉన్న రేగుల వెంకటేశు కుమార్తె భానుని నాలుగేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి రెండేళ్ల పాప ఉంది. తరచూ దంపతుల మ ధ్య గొడవలు జరగడం పెద్దల్లో పెట్టి మళ్లీ ఒక్కటి చేయడం జరుగుతుంది. తరచూ మద్యం సేవించి వచ్చి భార్యతో గొడవపడడం చేస్తుండేవాడు. పెళ్ల యినప్పటి నుంచి ఇదే తంతు.. ఇదిలా ఉండగా 3 రోజుల కిందట భార్యభర్తల మధ్య మళ్లీ గొడవ జరగడంతో ఆమె పాపతో పుట్టింటికి వెళ్లిపోయింది. సోమవారం ఉదయం తన భార్యను పంపించాలని శివ అత్తింటికి వెళ్లి కోరగా తాము పంపించమని చెప్పడంతో వెళ్లిపో యాడు. సోమవారం సాయంత్రం శివ మామ రేగుల వెంకన్న, బావమరిది శ్రీరామ్, బంధువులు మంగయ్య, రత్తయ్య, రాజు ఆయిల్ ఫాం గెలలు కోసే రెండు కత్తులు పట్టుకుని శివ ఇంటికి వెళ్లారు. నీ కొడుకు ఎక్కడ అని శివ తల్లి దండ్రులు భారతి, వెంకటేశ్‌లను అడిగారు. పక్క గదిలో భోజనం చేస్తున్నాడని చెప్పడంతో అక్కడికి వెళ్లారు. భోజనం చేస్తున్న శివను వెనక నుంచి పట్టుకుని బావమరిది, మిగిలిన వారు ఒక్కసారిగా కత్తులతో పీక కోసి అత్యంత పాశవికంగా హతమా ర్చారు. రక్తపు మడుగులో కొట్టుకుని శివ అక్కడి కక్కడే మృతిచెందాడు. దీంతో ఒక్కసారిగా భయా నక పరిస్థితులు నెలకొన్నాయి. శివ మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు. స్థానికులు రావడంతో అక్కడ నుంచి దుండగులు పరారయ్యారు. అత్యంత క్రూరంగా శివను హత్య చే యడంతో కాలనీవాసులు భయాందోళన చెందారు. ఆసుపత్రికి తరలించేలోపే శివ కొట్టుకుంటూ ప్రా ణం వదిలాడు. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది వచ్చి పరిశీలించి అప్పటికే శివ మృతి చెందినట్టు చెప్పారు. సమాచారం అందుకున్న సీఐ వై.రాంబాబు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలిం చారు. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


రక్తపు మడుగులో శివ మృతదేహం

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం
యానాం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): యానాం రీజెన్సీ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎన్ఎస్ఎస్ రీజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ మార్తండ ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ సరేళ్ల వీరకుమార్ మాట్లాడారు. 50మంది వలంటీర్లు పాల్గొన్నారు.

అమలాపురం
అమలాపురం • ముమ్మిడివరం • పి.గన్నవరం • రాజోలు

ఉచిత కంటి వైద్య శిబిరం
ఉప్పలగుప్తం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): సరిపల్లి పంచాయతీ వద్ద సోమవారం జేఎస్డీ రాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్.తేజస్విని 98మంది రోగులను పరీక్షించారు. మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. సర్పంచ్ గెడ్డం స్వరూపాసురేష్‌బాబు, జేఎస్డీ రాజు, సీహెచ్ చిట్టిబాబు, ఎస్.ఈశ్వరరావు పాల్గొన్నారు.

రూ.లక్షలతో నిర్మాణం.. వినియోగంలో నిర్లక్ష్యం

- రూ.32లక్షలతో ఐ.పోలవరంలో స్త్రీశక్తి భవనం నిర్మాణం
- 2016లో ప్రారంభోత్సవం
- తొమ్మిదేళ్లుగా నిరుపయోగం
- చాలీచాలని వసతులతో పాత భవనంలో నిర్వహణ


ఐ.పోలవరంలో నిరుపయోగంగా ఉన్న స్త్రీశక్తి భవనం

ఐ.పోలవరం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): రూ.32లక్షలతో నిర్మించిన స్త్రీశక్తి భవనం తొమ్మిదేళ్ళ నుంచి నిరుపయోగంగా ఉంది. భవన నిర్మాణం పూర్తయిన తర్వాత అప్పటి ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు 2016లో ప్రారంభోత్సవం చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి వెలుగు ఆధ్వర్యంలో నడిచే మండల మహిళా సమాఖ్య కార్యాలయం సిబ్బంది ఈభవనంలో విధులు నిర్వహించాలి. లక్షలాది రూపాయలతో భవనం నిర్మించి తొమ్మిదేళ్ళు కావస్తున్నా అది నేటికీ నిరుపయోగంగానే ఉంది. ఐ.పోలవరం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్‌తో పాటు సిబ్బంది, 40మంది యానిమేటర్లు ఐ.పోలవరం గతంలో చాలీచాలని వసతులతో నిర్మించిన మహిళా సమైక్య కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. పక్కా భవనం ఉన్నప్పటికీ కార్యాలయం ఏర్పాటు చెయలేదు. స్త్రీశక్తి భవనం వినియోగంలో లేకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటోంది. మరుడుదొడ్లు, టైల్స్ పాడైపోయి భవనం కళావిహీనంగా మారింది. రూ.లక్షలతో నిర్మించిన భవనాన్ని వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

భక్తుల హృదయాల్లో కోనసీమ భద్రాద్రి


అయినవిల్లిలో సీతారాముల మూలవిరాట్ విగ్రహాలు

- అయినవిల్లిలో శ్రీరామచంద్రుని క్షేత్రం
- నిత్య పూజా కార్యక్రమాలు

అయినవిల్లి, మార్చి 31(ఆంధ్రజ్యోతి): కోనసీమ భద్రాద్రిగా అయినవిల్లి శ్రీరామచంద్రుని క్షేత్రం భక్తుల హృదయాల్లో విరాజిల్లుతోంది. 150 ఏళ్లుగా దశరథ రామాలయంగా ఉన్న ఈఆలయం తోటకూర వంశీకుల సహకారంతో నిత్య పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈక్షేత్రంలో భక్తుల నుంచి ఎటువంటి టిక్కెట్టు రుసుం తీసుకోకుండా పూజా, సుదర్శనహోమాలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఈక్షేత్రంలో నిర్వహించే సుదర్శన హోమంలో లక్ష్మీనరసింహ స్వామి, సీతారాములు అగ్నిహోత్రాలు దర్శనమిస్తున్నట్టు భక్తులు చెబుతున్నారు. ఈక్షేత్రంలో రెండు ప్రదక్షిణలు చేస్తారు. రా అనే బీజాక్షరంతో ఒక ప్రదక్షిణ, మ అనే బీజాక్షరంతో మరో ప్రదక్షిణ చేస్తారు. రామనామంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహిస్తారు. విశ్రాంత దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ వాసర్త వీర వెంకటసత్యనారాయణమూర్తి ఈక్షేత్రంలో భక్తులకు సేవలందిస్తున్నారు. సేవలందిస్తున్న తోటకూర వంశీయుడైన తోటకూర వెంకటసత్యనారాయణరాజును భక్తులు అభినందిస్తున్నారు.

‘అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలి’


ఎమ్మెల్యే ఆనందరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎంయూ ప్రతినిధి రాంబాబు తదితరులు

అమలాపురం రూరల్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): అమలాపురం ఆర్టీసీ డిపోలో 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయడంతో పాటు డ్రైవర్లపై అక్రమ సస్పెన్షన్లను ఎత్తివేయాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ ఆధ్వర్యంలో అమలాపురం డిపో ఎదుట చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 36వ రోజుకు చేరుకున్నాయి. బీఎస్ నారాయణపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని నినాదాలు చేశారు. దీక్షలో జీవీఎస్ రావు, ఏఎస్ఎన్ఎస్ఎస్ ప్రకాష్, బీఆర్వీ రమణ, డీవీ రత్నం, సీహెచ్‌వీఎస్ నారాయణ, టీఆర్ రావు తదితరులు పాల్గొన్నారు. 42వ రోజు ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శి పందిరి రాంబాబు, డిపో కార్యదర్శి పితాని మణిరాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో యునైటెడ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అక్రమ సస్పెన్షన్లను ఎత్తివేయాలని నినాదాలు చేశారు. అనంతరం అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును కలిసి రాంబాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

చలివేంద్రం ప్రారంభం
అమలాపురం రూరల్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): శ్రీబాలభక్త గణపతి సేవాసంఘం ఆధ్వర్యంలో ఇందుపల్లిలో సోమవారం వేసవి చలివేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రాన్ని సేవాసంఘం అధ్యక్షుడు టీకే విశ్వనాథ్ ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు మల్లుల పోలయ్య, పీఏసీఎస్ సొసైటీ మాజీ అధ్యక్షుడు మల్లుల రామకృష్ణ, శిష్లా భవానీశంకర్ పాల్గొన్నారు.

రేపటి నుంచి విద్యుత్ సరఫరాలో అంతరాయం
అమలాపురం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ఏపీ ట్రాన్స్‌కో వారి ప్రధానమైన 220కేవీ సామర్లకోట సబ్‌స్టేషన్‌లో కంట్రోల్ ప్యానల్స్ (విద్యుత్ పరికరాలు) మార్పు చేస్తున్నందున ఏప్రిల్ 2,3 తేదీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సూపరింటెండెంట్ ఇంజనీర్ సిద్దెల రాజబాబు తెలిపారు. 132కేవీ గ్రిడ్ సబ్‌స్టేషన్ అమలాపురం, ముమ్మిడివరం, కొత్తపేట, రాజోలు పరిధిలోని ఏరియాల్లో బుధ, గురువారాల్లో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అప్పుడప్పుడూ విద్యుత్ సరఫరాలో అంతరాయం వచ్చే అవకాశం ఉందన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రాధాకృష్ణ

అమలాపురం రూరల్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అమలాపురం మండలశాఖ అధ్యక్షుడిగా ఏలేశ్వరపు రాధాకృష్ణను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ అందించిన నియామక పత్రాన్ని జిల్లా శాఖ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు సోమవారం అందజేశారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారని రాధాకృష్ణ పేర్కొన్నారు. పట్టణశాఖ అధ్యక్షుడు వంటెద్దు బాబి, కుడుపూడి శ్రీనివాస్, మొల్లేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా హరిబాబు

ఉప్పలగుప్తం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఉప్పలగుప్తం మండల అధ్యక్షుడిగా చల్లపల్లికి చెందిన పోలిశెట్టి హరిబాబు నియమితులయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు నుంచి నియామక పత్రాలు అందినట్టు హరిబాబు సోమవారం తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

సీపీఐ నాయకుడి మృతి
మలికిపురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): రామరాజులంకకు చెందిన సీపీఐ సీనియర్ కమ్యూనిస్టు నాయకులు దేవ సూర్యారావు (80) మృతిచెందారు. ఈయనకు ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. సూర్యారావు మొదటితరం కమ్యూనిస్టు నాయకుడు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఎనలేని కృషి చేశారు. సూర్యారావు మృతికి రాజోలు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ తదితరులు సంతాపం తెలిపారు.

నడక సింహాసనం పుస్తకావిష్కరణ
అమలాపురం టౌన్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు, సాహితీవేత్త నల్లా నరసింహమూర్తి రచించిన వందవ నడక నానీల కవితా సంపుటి నడక సింహాసనం పేరిట ద్వితీయ ముద్రణ చేయగా ఎంపీ కార్యాలయంలో సోమవారం అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ ఆవిష్కరించారు. నడక కవిగా ప్రజారోగ్య రక్షణ కోసం నరసింహమూర్తి చేస్తున్న కృషిని ఎంపీ అభినందించారు. సమాజంలో చైతన్యం తీసుకువచ్చేందుకు కవిత్వం ఎతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కోనసీమ రచయితల సంఘం అధ్యక్షుడు బీవీవీ సత్యనారాయణ, మెండి కమల, ముత్తాబత్తుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు




అమలాపురం మొల్లాముస్తఫా మసీదులో ప్రార్థనలు, రాజోలు: ఎమ్మెల్యే దేవవరప్రసాద్‌కు ఖురాన్ గ్రంథాన్ని అందిస్తున్న ముస్లింలు, ముమ్మిడివరంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

అమలాపురం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): అమలాపురం ముల్లా ముస్తఫా మసీదుతో పాటు జామియా మసీదులో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముల్లా ముస్తఫా మసీదులో బీహార్‌కు చెందిన మౌలానా మొహమ్మద్‌రజాల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అనంతరం పేదలకు దానాలు నిర్వహించారు. కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు ఎండీ ఆజామ్, ఎండీ అమీర్, ఎంఎంకేజీ మొయినుద్దీన్, జీఎం ఖాన్, ఎస్.లాల్, ఖాదర్‌వలీ, ఎండీ బషీర్, ఎండీ షరీఫ్, సయ్యద్ హమీద్, కరీముల్లాబాబా, షఫీ పాల్గొన్నారు. వయోబేధం లేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఉదయం నుంచి మసీదుల్లో ప్రార్థనలు నిర్వహించారు. ఈద్ ఉల్ ఫితర్‌కి నమాజ్ ఉదయం 9గంటలకు ప్రారంభమైంది. అమలాపురం మండలం బండారులంక మహమ్మద్ నబీ మసీదులో పఠాన్ మస్తాన్ ఖాన్, ఈసూఖాన్ ఆధ్వర్యంలో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎండీ షార్షిద్ ఆధ్వర్యంలో ఖురాన్ పఠించారు.

ముమ్మిడివరంలో నమాజులు
ముమ్మిడివరం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ముస్లింలు ఈద్ ఉల్‌ఫితర్ నమాజ్‌లు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక గొల్లగూడెంలో ఉన్న షియా మతస్తులకు చెందిన మస్జీదేజహారా, సున్ని జామియా మసీదుల వద్ద ముస్లింలు ఉదయం నుంచి ఈద్ ఉల్ ఫితర్ ప్రత్యేక నమాజులు చదివారు. అనంతరం ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నిరుపేదలు ఇరుగుపొరుగువారి పట్ల ప్రేమ, దయాగుణంతో మెలగాలని, దానధర్మాలు నిర్వహించాలని ప్రవక్త బోధించిన మార్గాలను ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా అనుసరించాలని ఢిల్లీ నుంచి విచ్చేసిన మౌలానా సయ్యద్‌తాజీమ్‌అబ్బాస్ రిజ్వీ సాహెబ్ ఖిబ్లా పేర్కొన్నారు. ఈసందర్భంగా ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దానధర్మాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాజిమ్‌హుస్సేన్, పేంటు సాహెబ్, అలీఅక్బర్, సాధక్‌హుస్సేన్, గజంఫర్ హుస్సేన్, సయిద్‌అలీ, గులేహసన్, భుట్టో, ఇర్ఫాన్‌అలీ, అలీహసన్, ఖుర్షీద్ హుస్సేన్, హైదర్‌అబ్బాస్, సాబుతో పలువురు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలతో మసీదుల అలంకరణ
అంబాజీపేట, మార్చి 31(ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగను ముస్లింలు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నెలరోజులు ఉప వాస దీక్ష చేపట్టారు. స్థానిక మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఖబర్‌స్తాన్ (శ్మశనావాటిక)కు వెళ్లి అక్కడ దివంగతులైన పెద్దల ఆత్మశాంతి కోసం నివాళులర్పించారు. చిన్నారులు, పెద్దలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్దవీధిలోని మసీదును విద్యుత్‌దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

యానాంలో ప్రత్యేక ప్రార్థనలు
యానాం, మార్చి31(ఆంధ్రజ్యోతి): యానాంలో ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెల రోజులుగా ముస్లింలు ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా కమిటీ ప్రతినిధులు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు.

అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి
రాజోలు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలులో కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇస్మాయిల్ స్వగృహం వద్దకు ఆయన సోమవారం విచ్చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసి తేనేటి విందులో పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు ముస్లిం పెద్దలు ఖురాన్ గ్రంథాన్ని అందజేశారు. మైనార్టీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా శ్రీను, చాగంటి స్వామి, దిరిశాల బాలాజీ, జగడం సత్యనారాయణ, అడబాల విజయ్, సూరిశెట్టి శ్రీనివాస్, కోళ్ల బాబి, కాట్న రాజు, జిలానీ, విప్పర్తి సాయిబాబు, పినిశెట్టి బుజ్జి, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దానాలు
మలికిపురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మలికిపురం జామియా మసీదులో రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దానాలు చేశారు. కార్యక్రమంలో మత పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

ముగిసిన ఉపవాస దీక్షలు
మామిడికుదురు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): రంజాన్ వేడుకలను ఆనందోత్సాహాలతో ముస్లింలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నగరం, మామిడికుదురు, కొమరాడ, మొగలికుదురు, పెదపట్నం గ్రామాల్లో రంజాన్‌ను పండుగను జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి చిన్నాపెద్దా రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెల రోజులు చేసిన ఉపవాస దీక్షలు, రంజాన్ ప్రార్థనలను అల్లా ఆమోదించాలంటూ భక్తులు కోరారు. దేశంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మతగురువులు తమ ప్రార్థనల్లో కోరారు. నగరం పెదపంజీషలో జరిగిన రంజాన్ వేడుకల్లో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అంతర్వేదిపాలెంలో ప్రార్థనలు
అంతర్వేది, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): అంతర్వేదిపాలెంలో ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అంతర్వేదిపాలెం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈవేడుకల్లో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయనకు ముస్లింలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం పిల్లలతో ఎమ్మెల్యే దేవ కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరా మల్లిబాబు, దిరిశాల బాలాజీ, గుబ్బల ఫణికుమార్, చాగంటి స్వామి, రహీమ్, పులగం రమేష్, గంటా నాయుడు, ముస్లింలు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై నిరసన
మామిడికుదురు, మార్చి 31(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును నిరసిస్తూ కొమరాడ మస్జీదే రహీమీయా మసీదులో ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజులు చేశారు. వక్ఫ్‌కు సంబంధించిన ఆస్తులు బోర్డు ఆధీనంలోనే ఉండాలని, ప్రస్తుతం ఏ చట్టం అయితే ఉందో ఆ చట్టానికి లోబడే సవరణలు ఉండాలని, దానికి తూట్లు పొడిచే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి సవరణలు చేపట్టినా దానికి ముస్లిం సమాజం అంగీకరించదన్నారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం భక్తులు పాల్గొన్నారు.

రూ.1,00,116 విరాళం
అంతర్వేది, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మోరి పార్వతీ సీతారామలింగేశ్వర స్వామివారి దేవాలయ పునర్నిర్మాణానికి వీరా కాశీవిశ్వనాథ్-ఉమానాగేశ్వరి దంపతులు రూ.1,00,116 విరాళంగా అందించినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇప్పటికే పలువురు విరాళాలు అందిస్తున్నారని, త్వరలోనే ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ సహకారంతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టేందుకు కార్యాచరణ జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సత్యగణేష్, స్నేహ, సునీల్, ముప్పర్తి సుబ్బారావు, బళ్ల లక్ష్మణ్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావుకు సన్మానం
అమలాపురం రూరల్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయిలో సివిల్ సప్లయి విజిలెన్స్‌అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ మోనటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులైన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మోకాటి నాగేశ్వరరావును సోమవారం సత్కరించారు. నడిపూడిలోని డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాలులో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులఆధ్వర్యంలో నాగేశ్వరరావును సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు మడికి సత్యనారాయణ, తెన్నేటి రాజబాబు, సభ్యులు నవుంద్రు వాడపల్లి, కొరుకూరి కృపావరం, నవుంద్రు లక్ష్మణరావు, వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాప నాగభూషణం, కార్యదర్శి చాట్ల సత్యనారాయణ, డైరెక్టర్ మందవెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రేపటి నుంచి ఉచిత శిక్షణ

గుబ్బల మురళీకృష్ణ

అమలాపురం రూరల్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): జిల్లాలో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు కేంద్రాల్లో ప్రస్తుత వేసవిలో విద్యార్థుల కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు జిల్లాశాఖ అధ్యక్షుడు గుబ్బల మురళీకృష్ణ తెలిపారు. పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష, కెరీర్ గైడెన్స్‌తో పాటు స్పోకెన్ ఇంగ్లీషులో నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. మామిడికుదురు మండలం మొగలికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంబాజీపేట జడ్పీ హైస్కూలు, మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం జిల్లా పరిషత్ హైస్కూలు, కాట్రేనికోన, ఆలమూరు, కొత్తపేట, రాజోలు మండల కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు రాసిన అన్ని సామాజికవర్గాల విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. ఏప్రిల్ 2న ఒకే సమయంలో మధ్యాహ్నం 2గంటల నుంచి శిక్షణ తరగతులను రాష్ట్ర అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం, ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు చొల్లంగి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రి సుబ్బరాజుల పర్యవేక్షణలో ప్రారంభిస్తామన్నారు. పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీల్లో సీట్లు దక్కించుకునేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. మామిడికుదురు, రాజోలు మండలాలకు చెందినవారు సెల్ 9440591873, 7396416311, అంబాజీపేట పరిసర మండలాలకు చెందినవారు సరిదే సత్యపల్లంరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు సెల్ 9849768793, శీలం అజయ్, సెల్ 9866835622, మలికిపురం, సఖినేటిపల్లి తదితర మండలాలకు చెందినవారు గౌరవాధ్యక్షుడు గుబ్బల సింహాచలం సెల్ 9849498245, కంకటాల చంద్రశేఖర్, అధ్యక్షుడు సెల్ 9491578013లను సంప్రదించాలన్నారు.

శ్రీకామాక్షీ దేవికి లక్ష పుష్పార్చన
అమలాపురం టౌన్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): అమలాపురం శ్రీకామాక్షీ పీఠంలో విశ్వావసునామ ఉగాది ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు సోమవారం పీఠాధిపతి కామేశ మహర్షి ఆధ్వర్యంలో శ్రీకామాక్షీ దేవికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన లక్ష పుష్పార్చన కార్యక్రమంలో వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. అమ్మవారికి నవావర్ణ మంత్ర అశ్వినీ నక్షత్ర హోమాలు, మహా పూర్ణాహుతి జరిపించారు. దీక్షా విరమణ అనంతరం వందలాది మందికి అన్నప్రసాద వితరణ జరిపారు. ఉగాది మహోత్సవాల్లో భాగంగా పలువురు పండితులను పీఠాధిపతి కామేశ మహర్షి ఆధ్వర్యంలో సత్కరించారు.

‘ఎస్సీ ఉద్యోగుల పట్ల వివక్షత తగదు’
అమలాపురం రూరల్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల పట్ల చూపిన వివక్షత రాష్ట్రంలోని ఎస్సీ ఉద్యోగులందరినీ అవమాన పరిచినట్టేనని ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లాశాఖ అధ్యక్షుడు బత్తుల నకులరాజు పేర్కొన్నారు. ఈదరపల్లిలోని డాబాగార్డెన్స్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీ-4 కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా సెలవు రోజున 130మంది ఎస్సీ ఉద్యోగులకు డ్యూటీలు వేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఒకే సామాజికవర్గానికి చెందిన ఉద్యోగులకు విధులు కేటాయించడాన్ని ఖండించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, ఆర్థిక కార్యదర్శి సాధనాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నేరేడుమిల్లి సత్యనారాయణ, భయ్యా మోహన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గెడ్డం ప్రదీప్, మంగం సుధాకర్, ఉప్పే నరసింహారావు, జనిపల్లి లోవరాజు, భూపతి మనోహర్‌రాజు పాల్గొన్నారు.

తాడి తాతారావు జయంతి వేడుకలు
ముమ్మిడివరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పారిశ్రామికవేత్త, సినీ నిర్మాత తాడి తాతారావు జయంతి వేడుకలను ముమ్మిడివరంలో సోమవారం నిర్వహించారు. సోమవారం టీటీఆర్ నగర్‌లోని తాడి తాతారావు ఘాట్‌లో ఆయన విగ్రహానికి కుమారులు నరసింహారావు, జానకీరామ్, కుమార్తె అల్లాడి రమణీకుమారి, కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం రమణీకుమారి ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాడి నాగేశ్వరరావు, పెదనరసింహారావు, కాశీవిశ్వేశ్వరరావు, పాయసం చిన్నీ, కోలా సాయిబాబు, దాట్ల బాబు, పొద్దోకు నారాయణరావు, యాళ్ల ఉదయ్, సత్తి నూకరాజు, గంటి రామకృష్ణ శ్రీనివాసరావు, మాదాల బుజ్జి, చిలకా నాగేంద్ర, పాల్గొన్నారు.

పరిపాలనాధికారిగా తులసీకృష్ణ

ముమ్మిడివరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం మండల పరిషత్ పరిపాలనాధికారిగా (ఏవో) బీహెచ్ తులసీకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏఎన్ శ్రీనివాస్ కాకినాడ జిల్లాపరిషత్ కార్యాలయానికి బదిలీపై వెళ్లడంతో తులసీకృష్ణ ఇక్కడకు బదిలీపై వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

ఘనంగా అన్నసమారాధన

మామిడికుదురు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మామిడికుదురు గ్రామదేవత నూకాలమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా సోమవారం నయినాల కుటుంబీకుల ఆధ్వర్యంలో మహాఅన్నసమారాధన ఘనంగా జరిగింది. నయినాల రాఘవులు, వెంకటరెడ్డి, జగన్నాథం, రంగారావు, కొల్లియ్య, గోపాలరావులు వారి కుటుంబ సహకారంతో ఏర్పాటుచేసిన అన్నసమారాధనలో 4 వేల మంది భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు గొల్లపల్లి సూర్యారావు, పాముల రాజేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. నాయకులు దిరిశాల బాలాజీ, చాగంటి స్వామి, జడ్పీటీసీ కసిరెడ్డి అంజిబాబు, చెల్లుబోయిన శ్రీనివాస్, సంసాని బులినాని, కటకంశెట్టి ఆదిత్య, బొర్రా ఈశ్వరరావు, దొమ్మేటి రాము, ఎంపీటీసీలు నెల్లి దుర్గాప్రసాద్, నయినాల సీతామహాలక్ష్మి, వర్ధినేని తులసీరామ్, అంకాని వీరాంజనేయులు, తోరం భాస్కర్, జాలెం సుబ్బారావు, సాగి బాబు, గంధం భాస్కర్, భక్తులు పాల్గొన్నారు.

అన్నదాన భవనంలో ఏసీల ఏర్పాటు
ఐ.పోలవరం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): మురమళ్ళ వీరేశ్వరస్వామి నిత్యాన్నదాన భవనంలో భక్తుల సౌకర్యార్థం రూ.3లక్షలతో నాలుగు ఏసీలను దేవస్థానం ఏర్పాటు చేసింది. ఈఏసీలను ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి కటారి శ్రీనివాసరాజు, అర్చకులు, పురోహితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతికి సంతాపం
అంబాజీపేట, మార్చి 31(ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్‌పగడాల మృతికి పలువురు క్రైస్తవులు సంతాపం వ్యక్తం చేశారు. ఇసుకపూడి సెయింట్ జోన్స్ లూథరన్ చర్చి పాస్టర్ కడలి రవిప్రకాష్ ఆధ్వర్యంలో సంఘస్తులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ప్రవీణ్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ముత్తాబత్తుల ప్రశాంత్, తరపట్ల అచ్యుతానందరావు, కుసుమ ఆనంద్ రాజు, తరపట్ల ఆనంద్‌గిరి, కుసుమ సుధాకర్, కుసుమ పాల్‌రాజు, సరేళ్ళ మునీష్, చిరంజీవి, కుసుమ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

మత గురువులకు సన్మానం
మామిడికుదురు, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ముస్లిం మత గురువులను మగటపల్లిలో జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు సన్మానించారు. గ్రామంలోని సున్నీ జామియా మసీదులో ముస్లింలకు ఈద్ ముబారక్ తెలియచేసి రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ముఖ్రం హుస్సేన్, మత గురువులను దుశ్శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. మహ్మద్ సమీద్ బాషా, బొలిశెట్టి జయరామ్, నామన నగేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ
ఐ.పోలవరం, మార్చి 31(ఆంధ్రజ్యోతి):మురమళ్ళ భద్రకాళీవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. మే ఒకటి నుంచి అయిదు రోజులు అర్చకుడు యనమండ్ర సత్యసీతారామశర్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. మే1న వైశాఖ శుక్ల పంచమి నాడు స్వామిబ్రహ్మోత్సవ కల్యాణం నిర్వహించనున్నట్టు ఆలయ సహాయ కమిషనర్ మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. దాట్ల రామకృష్ణంరాజు, జంపన బాబు, సూపరింటెండెంట్ కటారి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

రామకృష్ణ ఉద్యోగ విరమణ సభలో ప్రశంసలు

అమలాపురం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): అమలాపురం జిల్లా పోలీసు కార్యాలయం డిస్ట్రిక్ట్ ట్రాఫిక్ రికార్డ్స్ బ్యూరో విభాగం ఎస్ఐ గుబ్బల బాలవీరవెంకట రామకృష్ణ చేసిన సేవలు ప్రశంసనీయమని ఎస్పీ బి.కృష్ణారావు పేర్కొన్నారు. రామకృష్ణ ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వీడ్కోలు సభలో ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని రామకృష్ణ-అనురాధ దంపతులను సన్మానించారు. రామకృష్ణ 130కుపైగా జీఎస్ఈ క్యాష్ రివార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ జియాఎల్కేవి సుబ్బరాజు, ఎస్బీ ఇనస్పెక్టర్ బి.రాజశేఖర్, డీసీఆర్బీ ఇనస్పెక్టర్ వి.శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.బ్రహ్మానందం, పాటి రాధాకృష్ణ, అమలాపురం పట్టణంలోని పాత్రికేయులు, ప్రముఖవ్యాపారులు, కవులు, కళాకారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, స్నేహితులు హాజరై రామకృష్ణ దంపతులను వేర్వేరుగా సన్మానించారు.

తొలి మహిళా వైద్యురాలు జోషి జయంతి వేడుకలు
అమలాపురం టౌన్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): భారతీయ తొలి మహిళా వైద్యురాలు ఆనందీబాయి జోషి జయంతి వేడుకలను అమలాపురం మహిళా వాకర్స్ హెల్త్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గోఖలే వీధిలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జోషి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షురాలు యర్రమిల్లి అనంతలక్ష్మి, కార్యదర్శి గోటేటి లక్ష్మి, కోశాధికారి కంకటాల విజయలక్ష్మి, మాజీ అధ్యక్షురాలు పుత్సా రాజేశ్వరి, పుత్సా కృష్ణకామేశ్వర్ పాల్గొన్నారు.

హైకోర్టు బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా చంద్రశేఖర్‌రెడ్డి
మామిడికుదురు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): పెదపట్నం గ్రామానికి చెందిన పితాని చంద్రశేఖర్‌రెడ్డి ఏపీ హైకోర్టు బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా విజయం సాధించారు. ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. ఈసందర్భంగా ఆయన్ను గ్రామస్తులతో పాటు రాజోలు బార్ అసోసియేషన్ సభ్యులు దొంగ రామ్మోహన్, సత్తిరాజుస్వామి, నీతిపూడి సత్యనారాయణ, టి.నాగరాజు అభినందించారు.

కులం పేరుతో దూషించారని ఫిర్యాదు
కాట్రేనికోన, మార్చి 31(ఆంధ్రజ్యోతి): బ్రహ్మసమేధ్యంలో సర్పంచ్ ఆదేశాలతో తాగునీటి ట్యాంకులను శుభ్రపరుస్తున్న తనపై బలుసుతిప్పకు చెందిన సంగాని వెంకటేష్, అతని అనుచరులు కులం పేరుతో దూషిస్తూ దాడి చేసినట్టు అదే గ్రామానికి చెందిన నిమ్మితి నాగరాజు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 40మంది గ్రామస్తుల సమక్షంలో కొట్టడమే కాకుండా కాలితో తన్ని కులం పేరుతో దూషించినట్టు నాగరాజు అన్నాడు. తనకు న్యాయం జరక్కపోతే పోరాటం చేస్తానన్నాడు.

నక్షత్ర నవగ్రహ హోమాలు
అల్లవరం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): దేవగుప్తంలో ఉమాపార్వతీ మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద శివనామస్మరణలు, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ నక్షత్ర పూర్వక నవగ్రహ సహిత శివపంచాయతన యాగాలు ఘనంగా జరిగాయి. బ్రహ్మశ్రీ మరువాడ వెంకటేశ్వరశర్మ పర్యవేక్షణలో పోచినపెద్ది నరసింహమూర్తి(జడ్డి) బ్రహ్మత్వాన, పోచినపెద్ది శ్యామ్‌శర్మ, వేద పురోహితులు చండీహోమం, రుద్రహోమం, నవగ్రహ హోమాలు నిర్వహించారు. దేవగుప్తం, డి.రావులపాలెం పరిసర గ్రామాలకు చెందిన మహిళలు, భక్తులు నవగ్రహ నక్షత్ర హోమ పూజల్లో పాల్గొన్నారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు దేవగుప్తం శివాలయం వద్ద హోమాలు, పూజలు జరుగుతాయని పోచినపెద్ది శ్యామ్‌శర్మ తెలిపారు.

వేడుకగా కోదండ రామాలయం వద్ద హోమాలు
అల్లవరం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): యెంట్రుకోన కాల్వగట్టు శెట్టిబలిజ కోదండ రామాలయం వద్ద ప్రథమ వార్షికోత్సవ పూజలు, హోమాలు, అభిషేకాలు ఘనంగా జరిగాయి. సుదర్శనం వెంకటజనార్థనాచార్యుల నేతృత్వంలో సీతారాములకు హోమాలు, ధ్వజస్తంభ పూజ, నూతనంగా ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ పూజలు నిర్వహించారు. కడలి వీరవెంకటసత్యనారాయణ, గుబ్బల శ్రీనివాసరావు, మొల్లేటి సూర్యనారాయణ, మొల్లేటి వీరవెంకటసత్యనారాయణ, వాసర్ల శ్రీనివాసరావు, కడలి అభిరామ్‌లు కర్తలుగా వేదపురోహితులు పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హోమాలు, అన్నసమారాధనకు భక్తులు పోటెత్తారు.

విధినిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయి
పి.గన్నవరం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): విధినిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని అమలాపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకరరావు, ఆర్అండ్‌బీ డీఈ రాజేంద్ర అన్నారు. స్థానిక సీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అప్పారి సూర్యనారాయణ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన వీడ్కోలు సభ నిర్వహించారు. డాక్టర్ సూర్యనారాయణ, చంద్రశేషమణి దంపతులను దుశ్శాలువాతో సన్మానించారు. డాక్టర్ శంకరరావు, డాక్టర్ కోటేశ్వరరావు, హోమియో వైద్యులు శ్రీనివాస్, విశ్రాంత వైద్యులు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ డి.వల్లవి, సభ్యులు గుడాల సంపదరావు, కోట రాజేంద్ర ప్రసాద్, పితాని మహాలక్ష్మి, గూటం శ్రీనివాసరావు, వైద్యసిబ్బంది తేజ పాల్గొన్నారు.

నక్షత్ర నవగ్రహ హోమాలు

అల్లవరం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): దేవగుప్తంలో ఉమాపార్వతీ మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద శివనామస్మరణలు, వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ నక్షత్ర పూర్వక నవగ్రహ సహిత శివ పంచాయతన యాగాలు జరిగాయి. ఏప్రిల్ 5 వరకు శివాలయం వద్ద హోమాలు, పూజలు జరుగుతాయని పోచినపెద్ది శ్యామ్‌శర్మ తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ద్రాక్షారామ, మార్చి 31(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం వేగాయమ్మపేటలో ముస్లింలు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ప్రారంభించారు. ఎండ వేడిమి తో ఉపశమనం పొందేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.



సత్యశ్రీ రోడ్డులో మద్యం దుకాణం ఏర్పాటును నిరసిస్తూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రజలు

మద్యం షాపునకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు

మండపేట, మార్చి 31(ఆంధ్రజ్యోతి): మండపేటలోని సత్యశ్రీ రోడ్డులో మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని నిరశిస్తూ ప్రజలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఇళ్ల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు తగదని, దీనివల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతాయని వారంటున్నారు. మద్యం దుకాణం తొలగించే వరకు తమ నిరసన కొనసాగిస్తామని స్థానికులు ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. సోమవారం జరిగిన రిలే నిరాహార దీక్షల్లో మూడు వార్డులకు చెందిన మహిళలు, పురుషులు పాల్గొన్నారు.



వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తజనం

వాడపల్లి వెంకన్న ఆదాయం రూ.5.05 లక్షలు

ఆత్రేయపురం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి సోమవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్నప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.5,05,361 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి అమలాపురానికి చెందిన పచ్చిగోళ్ళ నాగవెంకట కృష్ణసుబ్బారావు, ఇందిరాకుమారి దంపతులు రూ.లక్ష విరాళం ఇచ్చారు. దాతలకు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందించారు.

వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేగుళ్ల

కపిలేశ్వరపురం, మార్చి 31(ఆంధ్రజ్యోతి) : కపిలేశ్వరపురం శివారు సత్యనారాయణపురం వద్ద నిర్మించిన ఆలయంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ సోమవారం వైభవంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వేర్వేరుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అగ్నికుల క్షత్రియుల సంఘం ఆధ్వ ర్యంలో జరిగిన ఈ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళను, ఎమ్మెల్సీ తోట ను వారు సన్మానించారు. ఆలయం వద్ద అన్నసమారాధన చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పలువురు భక్తులు, గ్రామ ప్రముఖులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి తాటి విసనకర్రలు ఎంతో మేలు

ఆత్రేయపురం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): వేసవిలో తాటి విసనకర్రలు ఆరోగ్యానికి మేలు చేకూరుస్తాయని ప్రముఖ సినీనటులు గౌతంరాజు, జోగినాయుడు, నెల్లూరి హరిబాబు పేర్కొన్నారు. సోమవారం ర్యాలీ అనూష్ హోమ్ వద్ద తాటి ఆకులతో చేసిన విసిన కర్రలను పేదలకు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు శారీరక ఆరోగ్యాన్ని విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చునన్నారు. కొంత మందికి జీవనోపాధి కల్పించవచ్చునన్నారు. వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించేందుకు విసినకర్రలు దోహదం చేస్తాయన్నారు. సంస్థ నిర్వాహకులు మోహిత్, సీత, సూర్యచంద్రరావు, శ్యామ్, అన్నపూర్ణ, పెద్దింటి రామం తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పేదలకు విసనకర్రలను పంపిణీ చేస్తున్న సినీ ప్రముఖులు

పార్టీకి సురేష్ చేసిన సేవలు మరవలేనివి

ద్రాక్షారామ, మార్చి 31(ఆంధ్రజ్యోతి): నెలపర్తిపాడు గ్రామానికి చెందిన వెలంపాలెం నీటి సంఘం అధ్యక్షుడు, టీడీపీ నాయకుడు దివంగత వల్లూరి సురేష్ తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు మరువలేనివని మంత్రి సుభాష్ అన్నారు. సోమవారం రామచంద్రపురం నెలపర్తిపాడులో సురేష్ సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా సురేష్ చిత్రపటానికి మంత్రి సుభాష్, టీడీపీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో సురేష్ కృషిని మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, పలువురు టీడీపీ నాయకులు గుర్తు చేసుకున్నారు. సమావేశంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, ప్రగతి చౌదరి, మాజీ సర్పంచ్ టేకుమూడి సత్యనారాయణ అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



సంస్మరణ సభలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

కూళ్లలో దాత అచ్చిబాబుకు సత్కారం



కూళ్లలో అచ్చిబాబును సత్కరిస్తున్న దృశ్యం

కె.గంగవరం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని కూళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న నరజాడ గ్రామానికి చెందిన దాత చింతపల్లి అచ్చిబాబును సోమవారం గ్రామస్తులు సత్కరించారు. నరజాడ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన్ను పూలమాలలు, దుశ్శాలువాతో సత్కరించారు. పేద విద్యార్థుల చదువుకు అచ్చిబాబు అందిస్తున్న సహకారాన్ని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పెంకే గోవిందరాజు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కోడి శ్రీనివాసరావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

రాముకు పలువురు అభినందనలు

రామచంద్రపురం (ద్రాక్షారామ), మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఉగాది సందర్భంగా కళారత్న హంస పురస్కారం అందుకున్న బుర్రకథా కళాకారుడు గొర్రెల రామును సోమవారం పలువురు అభినందించారు. అమరావతిలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఉగాది వేడుకల్లో సీఎం చేతుల మీదుగా పురస్కారం అందచేశారు. ఆయన పురస్కారం అందుకోవడంపై నియోజకవర్గానికి గర్వకారణమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం తదితరులు అన్నారు.



కళారత్న హంస పురస్కార అవార్డు గ్రహీతను అభినందిస్తున్న వాసంశెట్టి సత్యం





మండపేట మండలం ద్వారపూడిలో వున్న ప్రభుత్వ బాలుర వసతిగృహం. పక్క చిత్రంలో వసతిగృహానికి మరమ్మతులు చేస్తున్న దృశ్యం

బీసీ బాలుర వసతిగృహానికి మరమ్మతులు

• పట్టించుకోని గత ప్రభుత్వం • కూటమి రాకతో విద్యార్థులకు తొలగనున్న సమస్యలు

మండపేట, మార్చి 31(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాలు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నాయి. అరకొర వసతుల మధ్య పేద పిల్లలు అలానే చదువు కొనసాగించారు. ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావడంతో వసతిగృహాల రూపురేఖలు మారనున్నాయి. వాటికి మరమ్మతులు, ఆధునీకరణకు నిధులు విడుదల చేయడంతో వసతిగృహాల్లో పనులు వేగంగా జరుగుతున్నాయి. మండపేట మండలం ద్వారపూడిలో వున్న సాంఘిక సంక్షేమశాఖ సమీకృత వసతిగృహం మరమ్మతులకు ప్రభుత్వం రూ.33 లక్షలు విడుదల చేసిందని వార్డెన్ లక్ష్మణ్ తెలిపారు. ద్వారపూడిలో వున్న వసతిగృహంలో 300 మంది విద్యార్థుల వరకు ఉండేలా వసతి కల్పించారన్నారు. ప్రస్తుతం 64 మంది విద్యార్థులు ఉంటున్నారని తెలిపారు. ఇక్కడున్న వసతిగృహం ఊరికి దూరంగా ఉండటం వల్ల విద్యార్థులు పూర్తిస్థాయిలో చేరడం లేదన్న విమర్శలున్నాయి. ఇటీవల ఈ వసతిగృహానికి రూ.33 లక్షలతో మరమ్మతులు చేపట్టారు. కుళాయిలు, బాత్‌రూం తలుపులు తదితర మరమ్మతులు వేగంగా కొనసాగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో వసతిగృహాల్లోని విద్యార్థుల సమస్యలపై ఏనాడూ దృష్టిసారించలేదన్న ఆరోపణలున్నాయి. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వసతిగృహంలో ఉంటున్న విద్యార్థుల సమస్యలపై దృష్టిసారించింది. బీసీ బాలుర హాస్టళ్లలోని సమస్యలపై ప్రభుత్వం దృష్టిసారించడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ప్రత్యేక అలంకరణలో గరగాలమ్మ అమ్మవారు

ఘనంగా అమ్మవారి ఉత్సవాలు

రావులపాలెం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ఉగాదిని పురస్కరించుకుని అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మండల పరిధిలోని ముమ్మిడివరప్పాడు, ఈతకోటతో పాటు వివిధ గ్రామాల్లో ఆయా ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆయా ఆలయాల్లోని అమ్మవార్లు వివిధ అలంకరణలతో దర్శనమిస్తున్నారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.



చింతలూరు నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న సినీ గాయని శ్రీలలిత

చింతలూరు ఆలయంలో సినీ గాయని శ్రీలలిత పూజలు

ఆలమూరు, మార్చి 31(ఆంధ్రజ్యోతి): చింతలూరు నూకాంబిక అమ్మవారిని సోమవారం సినీ గాయని శ్రీలలిత కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. నేపథ్య గాయనిగా ప్రస్థానాన్ని ప్రారంభించిన అనంతరం గతంలో ఆమె చింతలూరు నూకాంబిక ఆలయంలో కచేరి చేశారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న సందర్భాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం శ్రీలలిత అమ్మవారిపై కీర్తన ఆలపించారు. శ్రీలలిత, సీతారాం కేసరి దంపతులను ఆలయ ఈవో ఉండవిల్లి వీర్రాజు చౌదరి ఉత్సవ కమిటీ చైర్మన్ గన్ని వెంకట్రావు తదితరులు వారిని సత్కరించారు. కార్యక్రమంలో గుడిపాటి శ్రీరామచంద్ర దత్తు, లక్ష్మీగణేష్, చింతలూరు ఫణీంద్రకుమార్, ద్విభాష్యం దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

తాపేశ్వరం సురుచిలో..

మండపేట, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సింగర్, యువ గాయని శ్రీలలిత ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చారు. సోమవారం తాపేశ్వరంలో వున్న సురుచి స్వీట్ స్టాల్‌ను సందర్శించి స్వీట్స్‌ను కొనుగోలు చేశారు. అమెకు స్వీట్ స్టాల్ యజమాని మల్లిబాబు కాజా ప్రత్యేకతను ఆమెకు తెలిపారు.



కోదండరాముని విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

వైభవంగా కోదండరాముని విగ్రహ ప్రతిష్ఠ

కొత్తపేట, మార్చి 31(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఏనుగుల మహల్‌లో సోమవారం కోదండరాముని విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. దీనికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, దర్నాల రామకృష్ణ, సిద్ధంశెట్టి వీరవెంకట సత్యనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రేపటి నుంచి వేసవి ఉచిత శిక్షణ తరగతులు

అమలాపురం రూరల్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు కేంద్రాల్లో వేసవిని పురస్కరించుకుని విద్యార్థులకు పలు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు జిల్లాశాఖ అధ్యక్షుడు గుబ్బల మురళీకృష్ణ తెలిపారు. ఉచిత పాలిటెక్నిక్ ఏపీఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష, కెరీర్ గైడెన్స్‌తో పాటు స్పోకెన్ ఇంగ్లీషులో నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ అందిస్తామని తెలిపారు. ఆలమూరు, కొత్తపేట మండల కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. పదో తరగతి పరీక్షలు రాసిన అన్ని సామాజిక వర్గాల విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. ఏప్రిల్ 2వ న ఒకే సమయంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి శిక్షణ కార్యక్రమాలను రాష్ట్ర అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చొల్లంగి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రి సుబ్బరాజుల పర్యవేక్షణలో వీటిని ప్రారంభిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు గౌరవాధ్యక్షుడు గుబ్బల సింహాచలం సెల్ 98494 98245, కంకటాల చంద్రశేఖర్, అధ్యక్షుడు సెల్ 94915 78013లను సంప్రదించాలన్నారు.



ఆలమూరు మండలంలో రంజాన్ ప్రార్థనలు



కపిలేశ్వరపురంలో రంజాన్ విశిష్టత తెలుపుతున్న దృశ్యం



ద్రాక్షారామలో ముస్లింల ప్రార్థనలు

ఘనంగా రంజాన్ వేడుకలు

ఆలమూరు, మార్చి 31(ఆంధ్రజ్యోతి): మండలంలో ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆలమూరు, పెదపళ్ల, నర్సిపూడి గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ దీక్షలను విరమించారు. కూటమి నాయకులు పలువురు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కపిలేశ్వరపురం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగరలో మస్‌జిద్ ఎ- ఇబ్రహిమాలో ఈద్ ప్రార్థనలు జరిపారు. మస్‌జిద్ ఎ-ఇబ్రహిమా ముతవల్లి మహ్మద్ అబ్బాస్ హుస్సేన్ ఆధ్వర్యంలో మస్‌జిద్ ఇమామ్ మౌలానా మహ్మద్ నాజీం అక్తర్ రంజాన్ విశిష్టత వివరించారు. ఈద్ ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఈద్‌ముబారక్ తెలుపుకున్నారు. కార్యక్రమంలో అంగర గ్రామంతో పాటు పడమరఖండ్రిక, కపిలేశ్వరపురం, వెదురుమూడి, నల్లూరు, వల్లూరు పరిసర గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ర్యాలీ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందు నిర్వహించారు. కట్టుంగ, వాడపల్లి, బొబ్బర్లంక గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు ప్రార్థనలు చేశారు.

మండపేట, (ఆంధ్రజ్యోతి): రంజాన్‌ను పురస్కరించుకుని మసీదులు కిటకిటలాడాయి. కలవపువ్వు సెంటరులోని జామీయా మసీదు, గాంధీనగర్, రావులపేట, విజయలక్ష్మీనగర్‌లలో వున్న మసీదుల్లో రంజాన్ ప్రార్థనలు జరి గాయి. జామీయా మసీదులో ఇమాం గులాం మొహ్మద్‌మూర్షిద్‌రజ్వీ ఆధ్యాత్మిక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



రాయవరం మండలం వెదురుపాక మసీదులో రంజాన్ ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు: ముస్లింలకు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వేర్వేరు ప్రకటనల్లో సోమవారం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ద్రాక్షారామ, (ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామలో ఈదుల్ ఫితర్(రంజాన్) వేడుకను సోమవారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. మసీదులకు చేరుకుని ధర్మగురువు ఫేష్ ఇమాం అనుకరిస్తూ నమాజ్ చేశారు. ద్రాక్షారామ పెద్ద మసీదులో మీర్జా అస్కరీ హుస్సేన్ నమాజ్ చేయించారు. అనంతరం ఒకరినొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఊరే గింపుగా ఆగావారివీధిలో చిన్న అబ్బాస్ స్వ గృహం వద్ద విందులో పాల్గొన్నారు. మంత్రి సుభాష్, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లి సూర్యప్రకాష్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

రాయవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాయవరం, లొల్ల, పసలపూడి, చెల్లూరు, వెదురుపాక గ్రామాల్లో ఉన్న మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వెదురుపాకలో మతపెద్ద షేక్ అహ్మద్ బాషా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా మతగురువు ఆఫీజ్ మహ్మద్ అబూ బక్కర్ ఖురాన్ ప్రవచనాలు వినిపించడంతో పాటు రంజాన్ విశిష్టత తెలిపారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో అహ్మద్ బాషా, షేక్ ఖాజాబాబు, మహబూబ్ బాషా, సయ్యద్ బాషా, వల్లీ, పలువురు ముస్లింలు పాల్గొన్నారు.



ఆత్రేయపురం మండలం ర్యాలీ మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నర్సిపూడి-సంధిపూడి రోడ్డుకు మోక్షం



ఆలమూరు మండలం నర్సిపూడి-సంధిపూడి రోడ్డు

ఆలమూరు, మార్చి 31(ఆంధ్రజ్యోతి): కడియం-వెదురుమూడి రోడ్డులోని ఆలమూరు మండలం నర్సిపూడి నుంచి సంధిపూడి వరకు ఆర్అండ్‌బీ రహదారికి మహర్దశ రానున్నది. కొత్తపేట నియోజకవర్గానికి ఆర్అండ్‌బీ శాఖ ద్వారా నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో అధ్వానంగా ఉన్న రోడ్డును అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. వీటికి ప్రతిపాదన పంపించడంతో రూ.5కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం విలేకరులకు తెలిపారు. రహదారుల మరమ్మతుల్లో భాగంగా ఇప్పటికే దీనికి నిధులు మంజూరు చేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టామన్నారు. అయితే పూర్తిస్థాయిలో ఈ రోడ్డును నిర్మించాలన్న నిర్ణయంలో భాగంగా దీనికి ప్రతిపాదనలు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ రోడ్డును మొదటి దశలోనే అభివృద్ధి చేయాలని నిర్ణయించానని దీంతో తక్షణం నిధులు మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే అన్నారు. నర్సిపూడి-సంధిపూడి రోడ్డుకు నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే కృషిని పలువురు సర్పంచ్‌లు, కూటమి నాయకులు, ప్రజలు అభినందించారు.

'వక్ఫ్ బిల్లును ప్రవేశపెడితే ప్రతిఘటిస్తాం'

మండపేట, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ బిల్లులు అంగీకరించేది లేదని జేఐహెచ్ రాష్ట్ర కార్యదర్శి ముహమ్మద్ షరీఫ్ అన్నారు. మండపేటలో ఇస్లామిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం జరిగిన వక్ఫ్ బిల్లు నిరసనలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని షాదీఖానా వద్ద జరిగిన నిరసన లో ఆయన ప్రసంగించారు. బిల్లు చట్టబద్ధత పొందితే రైతు తరహాలో దేశవ్యాప్తంగా ఉద్య మిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమం లో అధిక సంఖ్యలో ఇస్లామిక్ స్టూడెంట్స్ ముస్లింలు పాల్గొన్నారు.



మండపేటలో వక్ఫ్ బిల్లుకు నిరసన తెలుపుతున్న ముస్లింలు

'అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలి'

అమలాపురం రూరల్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): అమలాపురం ఆర్టీసీ డిపోలో 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయడంతో పాటు డ్రైవర్లపై అక్రమ సస్పెన్షన్లను ఎత్తివేయాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ ఆధ్వర్యంలో అమలాపురం డిపో ఎదుట చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 36వ రోజుకు చేరుకున్నాయి. బీఎస్ నారాయణపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని నినాదాలు చేశారు. దీక్షల్లో జీవీఎస్ రావు, ఏఎస్ఎన్ఎస్ఎస్ ప్రకాష్, బీఆర్వీ రమణ, డీవీ రత్నం, సీహెచ్‌వీఎస్ నారాయణ, టీఆర్ రావు తదితరులు పాల్గొన్నారు. 42వ రోజు ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శి పందిరి రాంబాబు, డిపో కార్యదర్శి పితాని మణిరాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో యునైటెడ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అక్రమ సస్పెన్షన్లను ఎత్తివేయాలని నినాదాలు చేశారు. అనంతరం అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును కలిసి రాంబాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.



ఎమ్మెల్యే ఆనందరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎంయూ ప్రతినిధి రాంబాబు తదితరులు

అమ్మవారి మంగళసూత్రాలు అపహరణ

రాయవరం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): రాయవరం కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో అన్నపూర్ణ అమ్మవారి బంగారు మంగళసూత్రాలను సోమవారం గుర్తు తెలియని దుండగుడు అపహరించుకుపోయాడు. ఆలయ పూజారి విలపర్తి సూర్యనారాయణశర్మ ఆలయం బయట పనుల్లో ఉండగా గుర్తు తెలియని దుండగుడు గర్భగుడిలోని అమ్మవారి మెడలో ఉన్న సుమారు 4 గ్రాముల బంగారు మంగళ సూత్రాలు అపహరించుకుపోయాడు. ఆలయంలో నుంచి బయటకు వస్తున్న దృశ్యాలు పక్కనే ఉన్న పోలమ్మ అమ్మవారి గుడి సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. దీనిపై ఆలయ పూజారి రాయవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

2, 3 తేదీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

రామచంద్రపురం(ద్రాక్షారామ), మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఏపీ ట్రాన్స్‌కో ప్రధానమైన 220 కెవి సామర్లకోట సబ్‌స్టేషన్‌లో విద్యుత్ కంట్రోల్ ప్యానల్స్ వేస్తున్న కారణంగా ఏప్రిల్ 2, 3 తేదీల్లో రామచంద్రపురం డివిజనల్‌లో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందని డీఈఈ కె. రత్నాలరావు తెలిపారు. రామచంద్రపురం, కె.గంగవరం, కపిలేశ్వరపురం, రామచంద్రపురం మండలం, మండపేట, ఆలమూరు, రాయవరం మండలాల్లో 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.1,00,116 విరాళం

అంతర్వేది, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మోరి పార్వతీ సీతారామలింగేశ్వర స్వామివారి దేవాలయ పునర్నిర్మాణానికి వీరా కాశీవిశ్వనాథ్-ఉమానాగేశ్వరి దంపతులు రూ.1,00,116 విరాళంగా అందించినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇప్పటికే పలువురు విరాళాలు అందిస్తున్నారని, త్వరలోనే ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ సహకారంతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టేందుకు కార్యాచరణ జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సత్యగణేష్, స్నేహ, సునీల్, ముప్పర్తి సుబ్బారావు, బళ్ల లక్ష్మణ్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.